# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 21-05-2016**

సమత, కరుణ, విజ్ఞానాల కలయికతో సమాజం పురోగమించాలని ప్రబోధించిన గౌతమ బుద్ధుని 2578వ జయంతిని (21.05.2016) పురస్కరించుకొని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సిఎం ఒక సందేశం ఇస్తూ, భారతదేశంలోనే కాకుండా దక్షిణాసియా దేశాలన్నింటిలో బౌద్ధం ప్రధాన జీవన స్రవంతిగా కొనసాగుతున్నదని అన్నారు. బౌద్ధం ఆశించిన శాంతి, సమానత్వం, సర్వ మానవ సౌభ్రాతృత్వం, ప్రజా సంక్షేమం ఈనాటికీ అనుసరణీయ మార్గాలు అని ఆయన అన్నారు. తెలంగాణ నేలలో బుద్ధుడు జీవించిన కాలంలోనే బౌద్ధం వ్యాపించి ఆనాటి నుండి నేటి దాకా సామాజిక జీవనాన్ని ప్రభావితం చేయడం తెలంగాణ ప్రాంతానికి గర్వకారణమని ముఖ్యమంత్రి అన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**